శ్రీ శివేదరయమార్కత్రయము
SL NO. 687

13648

[illegible]

శ్రీ గురవేనమః

16 JAN 1923

శ్రీ వేంకటరమణశతకము.

వైష్ణవం పరవస్తు వెంగయ్యగారిచే

రచియింపబడి

ఉత్తరాది సరాబు చిన్నకాశన్న ద్రవ్యసహాయము వలన,

ప్రొద్దుటూరు జానకీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

1923.

పత్రిక.

కడపజిల్లా ప్రొద్దుటూరుతాలూకా మధురపల్లనివాసియు చిన్నసింగనపల్లె హిందూయెలిమెంటరీ పాఠశాలోపాధ్యాయుండును తిరుమని రంగయ్యగారి ప్రియశిష్యుండును వైష్ణవంపరవస్తు చిన్నయ్య శేషాంబసుతుండును పండితజనమండలీ పాదపూజావిధేయుండునగు వెంగయ్యగారిచే రచియింపంబడిన తిరుపతి వేంకటరమణశతకము ఆర్యులు! యీయుందలి తప్పులున్న హంసలయి తప్పులవిడిచి యొప్పులు గ్రహింతురని వందనంబులాచరించుచు నిందితుల కవిత్వము వాగ్బంధంబగునట్లు మా నమూని మత్ప్రార్థింపబడుగుపుస్తకమును యీయాడేర్చితినని మనవిజేసుకొన్నందులకయి క్షమింపుడు.

1922 సంవత్సరం నవంబరునెల తే 13 దీకి సరియయిన దుందుభినామసంవత్సర కార్తీక బ ౯ లు సోమవారమునాటికి యీశతకము పూర్తి యయినది.

ఇట్లు బుధజనవిధేయుండు,

పరవసు వెంగయ్య.

శ్రీ

వేంకటరమణశతకము.

క. శ్రీ రమణా సజ్జన హృ
త్సారససంచరణ మౌనిసన్నుతచరణా
నారదయాంతఃకరణా
వీరాహిత గర్వహరణ వేంకటరమణా।

క. సోమారుణనేత్రా ఘ
నసు వ్రతతిర్లవిత్ర, శోభనగాత్రా
భామీ కీస్తుతపాత్రా
భీమాసుర గర్వహరణ వేంకటరమణా॥

క. శరణాగత జనరక్షణ
కరుణారస పూర్ణహృదయ, కైటభహరణా
తరుణాబ్జ విజితవదనా
విరాజిత సుగుణ నివసన వేంకటరమణా॥

క. వరదాదశరథ నందన
మురదానవ మదవిదళన మునిసంస్తవనా
శరదాబ్జ ముఖవికాసన
ద్విరదావన విశ్వభరణ, వేంకటరమణా।

క. వరనీల నిభ శరీరా
శరదిందు యశోవిశాల జనకాత్మజ హృ

శ్రీ వేంకటరమణశతకము

సరసీజ భృంగమాధవ
విరిదామర మృదుసుచరణ, వేంకటరమణా॥

క. గజరిపుహర కరుణాకర
భుజగాధిపశయన భక్తపోషణ శౌరీ
దనుజహర తాపస వందిత
విజితేంద్రియ కలుషహరణ, వేంకటరమణా॥

క. శ్రీ శేషాచలవాసా
కాశీవిశ్వేశమిత్ర కరుణాకరుని
న్నాశించినాడ కవితా
వేశుడగా నన్ను బ్రోవు, వేంకటరమణా॥

క. పావనచరితా నీపద
సేవనమును భక్తి సూక్తి చిరతరయశముల్
భావమునందు నొసంగియు
వివిధముల నన్ను బ్రోవు, వేంకటరమణా॥

క. నీలఘనాఘనమూర్తి
శ్రీలలన హృదబ్జవర్తి చిరతరకీర్తి
బాలిశకులసమవర్తి
వేలుపు సంకటనివర్తి, వేంకటరమణా॥

క. విషశయన విషధరప్రియ
విషజోద్భవ జనకసకల విషయనివాసా
విషజాయతాక్ష శ్రీశా
విషధీశసుదాపహరణ వేంకటరమణా॥

క. విషధరశయనా కరివర
విషజాయతపత్రనేత్ర విమలచరిత్రా
విషజభవాండధినాయక
విషయానందాత్మభరణ, వేంకటరమణా॥ 11

క. సంగరభీమా యలిమేల్
మంగమనోంబుజద్విరేఫ మానీంద్రనుతా
యంగజజనకా శ్రీతిరు
వేంగళనాథస్వరూప వేంకటరమణా। 12

క. నిను సాక్షిబెట్టి యూ భూ
జనముల భావనలజెప్ప సాగెదనింకన్
ఘనమగు వాగ్ధన మొసగవె
వినుతామర భక్తశరణ వేంకటరమణా। 13

క. అరిషడ్వర్గము చేగద
నరులెల్లను జిక్కిదార నందనులనుబల్
మురువున దేలుట మఱియును
విఱుగుటలుందఱుగుటలును వేంకటరమణా। 14

క, తరుణుల వలలోజిక్కియు
దరిజేరగలేక మధ్య తల్లడపడుచున్
సరణియుగానరు పురుషులు
విరిదామర మృదుసుచరణ వేంకటరమణా। 15

క. సుకవులు హంసలు నొకటౌ
కుకవులు కాకములు చిట్టికుక్కలు గాద్దుల్

నొకటైచెల్లును భువిలో
వికసితముఖ కమలతరుణ వేంకటరమణా॥ 16

క. ఘనమగు తనకుచయుగళిం
గనిదూరక మీఁదిరవిక కామినిదూరున్
ననయము గ్రూరుడు తన త
ప్పును గానక నటులెదూరు. బుధులను రమణా॥ 17

క. పసుదు మఱి పసుప్కుణంబును
చెడుగును నాచీరవేను క్షితిలోనొరులన్
కడు బాధించెడివారలు
వెడవిల్తుని జనకకృష్ణ వేంకటరమణా॥ 18

క. అతిశానితనపుగొల్లవి
హితమును లేనట్టిసతిని హీనపుజాతిన్
మతిమంతులయిన వారలు
వితతంబుగ జేర్చరాదు వేంకటరమణా॥ 19

క. జనియించినపుడు గానము
చనిపోయిన యపుడు గనము జన్మినము నే
డు నడుమ నరుడుగ గన్నది
వినవలెనా దానిసుద్ది వేంకటరమణా॥ 20

క. కాయమున జొరిన మునిసిత
సాయకముల దీయవచ్చు జరరపుమాటన్
పాయక మదిలో నాటిన
వేయివిధంబులను రావు వేంకటరమణా॥ 21

క. తోలుఁదోలుబొక్కల దినియు స్వ
గాత్రము పులియైనభంగి కడుహీనులు గ
ర్వాల మము నిందగా న
న్నేల పులను లెక్కగొనరు వేంకటరమణా 22

క. వెలుగులు తొంగలనగాని చం
కలా నిరీక్షించుకొనిసటుల గానివుచెంబుఁ
ఫలమని ఘనులుం దాపుకు
బిలిచియు పోషించుమెట్ల వేంకటరమణా॥ 23

క. ఒకరిభయంబునకును వే
చ్చోకరుఁ నులుకంగనేల నుజ్జ్వల నిలయాం
తకుపగిది నీవుతుండగ
వికలులు స్మరియింపలేరు వేంకటరమణా॥ 24

క. పలువలగు చెలులుగూడిన
స్థలమున విటజనులుగూడు సరణిని నాహృ
జ్జలజమున గూడరాదా
విలసిత సద్ధర్మ శరణ వేంకటరమణా॥ 25

క. నిడుపుంగొమ్ముల గొద్దును
బిడియంబును లేకతిరుగు విధమును చదువుఁ
విడుపుగ జదివిన పాపజుఁ
విడువగవలెఁ దూరముగను వేంకటరమణా॥ 26

క. తనమాత్రయన్న వనితా
మణి గురుభామిని దదాప మానిని ధరణీ

శునింతి వీరలేవురు
వినుతింపగ దల్లులైరి వేంకటరమణా॥ 27

క. తనయూలు మంచిదంచును
దను బ్రాజ్ఞుంశంచు నౌరుల తప్పెన్నెడియూ
మనుజుని సతియే జారిణి
పెనుపగు జారుండతండె వేంకటరమణా॥ 28

క. మగడున్న యప్పుడెంతో
మగడుంలేకున్ననంతె మదినిశ్చలమై
మగువయెది నడుచునోయది
పగతాశా పుణ్యసాధ్వి వేంకటరమణా॥ 29

క. నరునకు జూడగ మునివలె
పెరవారికి జాణవలెను బెంపెక్కిన నా
తరుణిని విమువలె పురుషుడు
విరిదామర మృదుసు చరణ వేంకటరమణా॥ 30

క వనితగుణ మెంతసేపుం
గనవలె దానేర్పరైతె గనుద్రిష్టటలో
గనబడుగద మాటలలో
వినవగు గడజాతిరీతి వేంకటరమణా॥ 31

క. మేటులగు దాత్రలుండగ
కూటికి తమవద్దనున్న గుణహీనులతో
పోటుమరింతగ నుందును
వీటంగలవారి కెల వేంకటరమణా॥ 32

క. ఎరుకే మూలము జగతికి
నెరుకే మూలంబు సర్వహితములకెల్లన్
యెరుకే మూలము విద్యకు
నెరుకే మూలంబు మోక్షమెరుగను రమణా॥ 33

క. కొంచెపువాడును నోరులను
వంచించు గుణంబువాడు భక్తులపొట్టల్
నెంచెడివాడును సంభా
వించంగను రానివారు వేంకటరమణా॥ 34

క. గురువును వెదుకగవలయున్
గురువును సేవింపవలయు గురుకృపతోడన్
గురుతును గనుగొనవలయును
విరతిని గనియున్నవాడు వేంకటరమణా॥ 35

క. ఒక యోగసాధనము లెం
దుకుగన్నులు మూయనేల ధ్రువంబగుము
త్రికలక్ష్యతేల దనలో
వికసించిన విన్నుగనక వేంకటరమణా॥ 36

క. కులమెచ్చు తగ్గులందును
గలహింతురు కుటిలమతులు ఘనమాటకునా
కులమెఱుపు నలుపు పసపో
వెలియో నిడుపో వెడల్పో వేంకటరమణా॥ 37

క ముదితల యధరామృతముల
ముదమూరగ గ్రోలు చంద్రుడు మునినుతనీన

త్పపద్మ మరిందంబును
వెదకియు నానంగలేక వేంకటరమణా॥ 38

క. తపకంటిమన్న గజము
గనితీయగ లేకనొరుల కంటిలో మశకం
బును గనితీయగబోదురు
వినుతింబని యెంచి ఖలులు వేంకటరమణా॥ 39

క. పెద్దలమని యోగీశుల
వద్దను యాసనములేసి వదరుచు నుండే
మొద్దుల నొప్పుదురా ఘన
పెద్దలు తపమాచరించి వేంకటరమణా॥ 40

క. ఎప్పుడుజూచిన నితరుల
తప్పుల నెన్నెదరు గాని తమతప్పుల దా
మెప్పుడో జెప్పట పరులకు
విప్పి బయల్పడగ బుడమి వేంకటరమణా॥ 41

క. కూడదు మగువను విడుచుట
గూడదు రిపునింట కూడు గుడుచుట మదిలో
గూడదు కపటము లోభిని
వేడంగను గూడదవని వేంకటరమణా॥ 42

క. అందఱు బ్రాహ్మలమంచును
బొందుగ బల్కెదరుగాని భువిలో బ్రహ్మం
బంది గన జాలనయ్యలు
వెందులకా బావలాట వేంకటరమణా॥ 43

క. సందేహపు పంచాయతి
నెందేనియు నెవ్వడైన నిడివిడుదంచున్
బొందించి తీర్పగూడదు
విందులె పెరవారికాని వేంకటరమణా॥

క. కడుపుకు దిన్నానొకడే
కడుకుంలేకున్ననొకడు ఘనమగుమానం
బడకువ రక్షణగలిగిన
బిడయేలోకంబుతల్లి వేంకటరమణా॥ 45

క. జనియించువారి జూచుచు
మనుచుండెడి వారిగనుచు మఱియునువారల్
చనిపోవు జాడగాంచుచు
వినిగనరే నీదుకథలు వేంకటరమణా॥ 46

క. కులశీలల కెటుబోల్చిన
కులటలు బోలంగగలరె కుందనమున పెం
పొలికెడి రత్నముబోలునె
వెలహీనపు తళుకురాయి వేంకటరమణా॥ 47

క. కానితినవలె నేవస్తువు
గనిచనవలెయుంచిత్రోవ ఘనులున్నైతే
మనుమన మనువులకథలన్
వినిమనవలె వారివలెనె వేంకటరమణా॥ 48

క. కలవారికె జ్ఞానంబును
గలవారికె విద్యబుద్ధి గలవారికె పై

రులు పంటలుగలవారికె
విలువబలము ధనముఘనము వేంకటరమణా॥ 49

క. చూపవలె సురభిశత్వము
జూపంగావలెను హంస సుగుణంబును యీ
పాపపు గలికాలంబున
వేపాకును దివ్వగాని వేంకటరమణా॥ 50

క. సంతోషికి సుఖమే లే
దెంతయు మూర్ఖునకుసుఖము యింతులకును నా
కాంతుడె సుఖము మహేశుని
వింతలెభక్తులకు సుఖము వేంకటరమణా 51

క. గురువుల సన్నిధిబోధను
సరిగావినుచుండినడువ జాలని తెంపుల్
గురువుల నేరము లెన్నుచు
విరసముగా దిరుగుచుండ్రు వేంకటరమణా 52

క. చాలే మూలముచేనికి
జాలేమూలంబుగామ సామీప్యమునకా
మేలేమూలము నేస్తికి
వీలేమూలంబు కవికి వేంకటరమణా 53

క. మంచిదె గురుసేవించుట
మంచిదె తలిదండ్రినెపుడు మంచుటరిపూలకా
నొంచుటమంచిదె యెదభా
వించుట మంచిదె హితంబు వేంకటరమణా॥ 54

క. బిగువే సత్యంబాడుట
బిగువేతనయూఁరనుంట బిగువే మగనిన్
దగిలిసుఖించెడి మగువకు
బిగువేనిను గొల్చుటెల్ల వేంకటరమణా

క. మాలలతో స్నేహంబును
బాలురతో సరసములును భార్యతొ చనవున్
బాలెంత తోటికూటమి
పీలుకుభంగంబుదెచ్చు వేంకటరమణా॥ 56

క. పండితులమంచు తెలియని
బండలతో గూయుచుండ్రు ఫలమేమొక్కో
బండలకు విద్య నేర్పిన
వెండియుతాపండితుండు వేంకటరమణా॥ 57

క. ఒరునింటి లోనికేనరు
లరుగగపనిబడ్డ వాకిలావలినుండే
సరిహెచ్చరించి పోవుట
విరిదామర మృదుసుచరణ వేంకటరమణా॥ 58

క. ఎన్నగ సతిమాటలువిని
యన్నలదమ్ములను బాసి యట వేరుంటల్
దున్నలనమ్మక నేటిలో
బిన్నగదిగిపోయినట్లు వేంకటరమణా॥ 59

క. పెద్దల యాసనములపై
ముద్దులుగూర్చుండుటెల్ల భువిసింహగుహన్

హద్దులుదెలియని కుక్కలు
పెద్దనిలయము జేరినట్లు వేంకటరమణా॥ 60

క. పెండ్లాల నమ్మిపుట్టిన
యింట్లకబహుకాలముంచు హితమునువినుమా
కొండ్లాడి నట్టియుయ్యాల
కండ్లకగినియూగినట్లు గదరారమణా॥ 61

క. చదువుంజెప్పిన గురువును
మదియందున మఱచువాడు మగడుక విడు నా
ముదితయు నిర్వురు జగతిని
విదితంబుగ జెడినవారు వేంకటరమణా॥ 62

క. అదియెట్లా చెప్పుమనకయె
యెదిరెవ్వండేనిగాని యిదియిట్లనుచున్
మదినోర్వలేక బల్కుట
విదితంబుగధర్మహాని వేంకటరమణా॥ 63

క. పాడియె పస సంసారికి
కోడెలె పస సేద్యములకు కొండెలకెల్లన్
చేడెలె పస యేనోటికి
వీడెమె పస మోహాతరణ వేంకటరమణా॥ 64

క. కూడవలె నిజసఖీమణి
గూడంగవలెను బంధుగురువుల చెంతన్
గూడవలె ప్రాణమిత్రుల
వేడుకలివి కూటములకు వేంకటరమణా॥ 65

శ్రీ వేంకటరమణ శతకము

క. ఖలుతోటి చెలిమియును లం
జలతోటిసఖిత్వమును బ్రశాంతులతో వా
దులు బలవంతులతో వ
ద్దులు చావుఁ దెచ్చు మఱి బుధులకుఁ రమణా॥

క. కనకంబు సందునవితల
చనులందును పెదవులందు సృరుగ్రహమందున్
ధనమందు నిచ్చవలిన
వినయాత్ములె ముక్తిపరులు వేంకటరమణా॥ 67

క. హీనుండగణిత విద్యం
మానుగ తానభ్యసింప మాన్యుండౌనా
సూనములు కింశుకమున న
వీనములై యేమిఘనము వేంకటరమణా॥ 68

క. ఇయ్యగవలె దానంబును
జెయ్యగవలె సుజనవరుల స్నేహముమదిలో
నెయ్యంబుంచగవలె చను
వియ్యగవలె గురునితోడ హితమతి రమణా॥ 69

క. చెయ్యగవలె కష్టంబుల
నెయ్యన్నము దినగవలెను నిందలనోర్వన్
ముయ్యగవలె నున్నంతలో
వెయ్యగవలె నర్థులకును విహితుడు రమణా॥ 70

క. సుగుణులకు సంశయంబులు
దగిలించుచు గష్టపడగ దప్పట్లిడునా

ధగిడీగాడిద కొడుకులు
వెగడొందక సుఖముగాంద్ర వేంకటరమణా॥ 71

క. నారీరత్నంబుల గని
పేరిక బిలనట్టివాని పెద్దలగన్నన్
గౌరవము జేయనీనిని
జేరగ దీయంగరాదు స్వేచ్ఛలు రమణా॥ 72

క. ఈసుఖము శాశ్వతంబని
మోసము వముజెందుచుంద్రు మూర్ఖజనంబుల్
తాసమని పోవునప్పుడు
వీసానికిబనికిరాదు వేంకటరమణా। 73

క. వారింగలసిన లవణము
వారేయగు నట్టియున్న వట్టిగనుండున్
వారింగలసిన జీవుడు
వేరుంగాదిర్వురొకటె వేంకటరమణా। 74

క, కసుగాయ ద్రెంపువాడును
పసిబిల్లల గూడువాడు. బంధులహితులన్
కసిబట్టి జంపువాడును
వెనభూమిని ద్రుంగుచాడు వేంకటరమణా॥ 75

క. అంగిని దొడగనివానిని
సంగీతము దెలియనీవీ సరసముమీఱన్
బంగరు బట్టనివానిని
గంగలొ దిగనట్టివాని గానమురమణా॥ 76

క. సతిసుతచయ మోహంబున
సతిధన వాంఛితము చేత సటియించెడి దు
ర్మతులకు జిక్కన నీపద
వితతామృత రసము గ్రోల వేంకటరమణా॥

క. అలువ్వగలు బఱుండెడి
లీలంగారంబుసొచ్చు లేవడిమనజాల్
మాలలకన్నను మాలలు
వేలుంచిన గుణమునందు వేంకటరమణా॥ 78

క. మంచైనను చెడ్డయినను
పొంచులు విననాదు స్త్రీలె పురుషులెగానీ
వంచన గర్లెగదతము
వించుండుట బల్లిరీతి వేంకటరమణా॥ 79

క. మనముల్ జంపగపలయును
జనియింపగ జేయువలయుసాత్వికభావం
బనువుగ దానంనినుగని
పెనుపొందగ వలయునుగుణి వేంకటరమణా॥ 80

క. చంపగవలె షడ్గుణముల
ద్రెంపగవలె నోరుల నింద దీనులయందున్
నంపగవలె కరుణయు ప్రభ
విచపగవలె బుద్ధిశాలి వేంకటరమణా॥ 81

క. వర్వంబెరిగిన వారలు
దురి ...ణము పదుల నెవ్వుడు దూషించుటలున్

గర్వము మదియందుంచరు
పేర్వేలయు దూరగణితముగ వేంకటరమణా॥ 82

క. దానంబౌషధమును యువ
మానంబును మైథునంబు మంత్రంబనువుల్
మానముతేయిడి విత్తము
లీనవకము దాచదగును హితమతి రమణా॥ 83

క. ఒదిగియు సజ్జనుడున్నన్
మదమున దుర్జనులు తామె మాన్యులమంచున్
గదిరించి పల్కుదురు యా
బెదురుకుసీపదమెంతు వేంకటరమణా॥ 84

క. చోరులకు చోరచింతలు
జారులకున్ జారచింత సాధులకెల్లన్
తారకముపైనిచింతలు
వీరెట్టులనిన్నుగంద్రు వేంకటరమణా॥ 85

క. ఘనులు బడుపాట్లనెల్లన్
ఘనులే తెలియుదురుగాని ఖలులెట్టులతా
గనుగొందు రాత్మలందున
వినుతగుణా విశ్వతరణ వేంకటరమణా॥ 86

క. మాకులము గొప్పదంచును
మాకుసమానంబుగారు మహిలోనంచున్
శ్రీకొని బల్కెదరీ యువి
వేకులు గొప్పదౌగనరు వేంకటరమణా॥ 87

మనుజుడు తాఘనుడైతే
ఘనులగు సాధువులనింద గావింపఁగా
తనుమంచిదైన రత్నము
పెనుపొందదె భర్మమందు వేంకటరమణా॥ 88

క. ఆమని నప్పుంజేసిని
కోమటిసురగృహములందు గొనితినిత్రావఁ
శ్రీమంతుడైనగానీ
భూమిం దారిద్ర్యుడతడె బొలుపుగరమణా। 89

క. ఏకామిను లేపురుషులైః
వాకిటిగడపెక్కరాదు వాకిటగూర్చో
నేకూడదట్లు గూర్చొనె
నాకదుదారిద్ర్యలొంట న్యాయముఁరమణా॥ 90

క. తా లంజగాక పోతే
యేలా పరపురుషులున్న యెడమాట్లాడుఁ
బోలె మతి గట్టిదైనను
కీలాలం బెట్లుగాఙు క్షితిపై రమణా॥ 91

క. తరుణమున బెట్టుపైగును
తరుణంబున బుట్టినట్టి దనయుడు నాస
త్పురుషుల సఖ్యంబును నివి
తరుణంబున కుపకరించు ధర్మైరమణా॥ 92

క. ధనికుం దగ్గఱనుంచిన
ధనము సుగుణులకుజేయు తగునుపకారం

బును బాల్యమందు నేర్చిన
ఘనవిద్యయు బనికివచ్చు గదువుకురమణా॥ 93

క. కండ్లే పస కనుగొనుటకు
చండ్లే పస కన్నెలకును జారులకును మరు
నిండ్లే పస రాజులకును
విండ్లే పస సుగుణభరణ వేంకటరమణా॥ 94

క. ఇండ్లే పస సంసార్లకు
చెండ్లే పస యాటలకును సిరిగూర్చుటకున్
యాండ్లే పస కాపులకును
బండ్లే పస దివ్యచరణ పద్మాభరణా॥ 95

క. పరిపూర్ణకొ త్తగొలవలె
పరిమితమగు మాటలాడ సలెచానల ద
గ్గరనుండ కవలబోవలె
నెరవరియగు పురుషుడైతె వేంకటరమణా॥ 96

క. భూవలయంబున కనకము
పెవనితల యోనిపెన పాపలపెనన్
భావంబు దగులనయ్యలు
వేవేలకు నొకడులేడు వేంకటరమణా॥ 97

క. అశనముతటి నాచారము
నిశవేళను చిత్తశుద్ధి నిజముగ గర్భం
బుశోభిలినపుడు బిగువును
విశదంబుగ దొలగుచుండు వేంకటరమణా॥ 98

క. మలమూత్ర విడువనుబోవుచు
జలముల్గొని పోకవిడిచి చనియింటిలో ముం
తలతో ముంచి పెరటిలో ద
విలికడుగఁ దరిద్రుడతడే వేంకటరమణా॥ 99

క. ఎప్పుడొరు వేడిబ్రదికెడి
యప్పురుషుని జీవనంబు నటనీటను దా
దెప్పపడి యీదునాతని
యొప్పగద భద్రచరణ యుర్వీరమణా॥ 100

క. గురువడిగిన కొయగూరన్
బెరికియ్యగ లేరులంజ విసయంబులకున్
దొరికినధనముల నిత్తురు
యిరవుదిలో లంజయెంత యింపోరమణా॥ 101

క. ఒకని నొకడొంచినాడని
గకవికలుగ గూయుచుంద్రు ఖలులందరు నా
పికములగాకులు గాకుల
బికములు నొంపంగ గలరొ వేంకటరమణా॥ 102

క. చోరుని చెంగట నావర
నారీమణి సజ్జవైరి నగరంబుల న
వ్వారైన మొలగజావుచు
వేరేలేదదియ గదవె వేంకటరమణా॥ 103

క. తాగుడుబోతుల వెంబడి
నేగుటయును ద్రావునట్టి యింటిలొజొరుటల్

భోగినిగృహముల మెలగుట
వేగంటికినైన దగదు వేంకటరమణా॥ 104

క. పౌరాణంబులు వినగన
నేరరు సంకరపుజాతి నిందితసద్దుల్
నోరూర వినుచునుందురు
వీరాభవశంబులొకటె వేంకటరమణా॥ 105

క. తత్వము బాడునుటందురు
తత్వంబే నేర్చియున్న తత్వంబెలా
సత్వ విశారదుడై పర
తత్వంబును బొందవలయు ధన్యుడురమణా॥ 106

క. సరీసృపముల బగతురక
లరాలను మఱియును దాయలనుసుంకరి జూ
దకులను పాషాణములక్
కరణంబుల నమ్మరాదు గదరారమణా॥ 107

క. మేటులు బలిబంధకర్తలు
సాటిలొనైన రాజసభలం దైనన్
నీటుగని యున్నవారలు
నాటక కవులేదుఘనము నాటిరిరమణా॥ 108

క. తనమిత్రుడుగా నుండియు
తనమర్మము లొరులతోడ నగజెప్పెడి యా
మనుబోతు యొద్దకొడుకుల
వినగనగంరాదు బుధుప వేంకటరమణా॥ 109

క. తెగ్గన్ని రుచులదిరిగిన
దొడ్డగు రుచిగాంచనట్లు దుష్టజనుండున్
జడ్డుదనంబున ధీరుల
దొడ్డను గనలేకుగదవె తుదికినిరమణా॥ 110

క. తానెంత జదువుకున్నను
బూని ప్రబంధాస్యలగు సుపూజితమతులన్
నూనముగ బల్కగూడదు
మానంబును గల్గియున్న మానిసిరమణా॥ 111

క. గురిగింజెలు పేగాసీ
గురుతుగ నలపుండుగాడె గుదమురయంగా
దురితాత్ము లాత్మ లెప్పుడు
వెరవారగ నటులెయుండు వేంకటరమణా॥ 112

క. పాపులపాపులుగూడిన
తాపములన్ జేయుచుండ్రు ధరనెట్లన్నన్
నేపాళంబులు మ్రింగిన
భూపాలము గదలునట్లు బోలుపుగరమణా॥ 113

క. ద్విజులందు జ్ఞానియునుభూ
భుజులందు బలాన్వితుండు బోలుపొందగ నూ
రుజులందు విత్తపతి పా
దజులందును ముదుకపెద్దయనబడు రమణా॥ 114

క జీవనము ధనముపుత్రులు
యౌవనమున్ భార్యలాదిగా నివిదిరముల్

గావుమఱి ధర్మకీర్తులె
కేవలతరమగుచు వెల్గుచుంటివి పై రమణా॥ 115

క. నగజాయను మాతృకవలె
పరవిభవము మృత్యువంబు పరభూతములన్
గరుణ తనవలెనె జూచెడి
బిరుదాంకుడు నీసమంబు వేంకటరమణా॥ 116

క. శత్రువును నన్యకాంతను
శత్రువు మిత్రులనుచోర జారులమఱియున్
పాత్రముగ నీవిచ్చు నప
విత్రునిగూడంగరాదు వేంకటరమణా॥ 117

క. తనుజనియించిన పాదిని
గనుగొని తానొకగిన్నంబె గలియుగమందున్
జనునుమఱి తనమపుట్టుక
వినుతింపగ తల్లియెరుగు వేంకటరమణా॥ 118

క. పొలమెంత పంటబండిన
ఖలజనములు దృష్టివనక గట్టావలి కం
కులగొఱకు చుందురెప్పుడు
విలయాంతకు చేతగూల వేంకటరమణా॥ 119

క. వరవస్తు వంశనీరధి
శరదిందుడ సుగుణకరుడ శాశ్వతయశుడన్
తిరుమేన్ రంగయశిష్యుడ
చిరపుణ్యుడ చిన్నయార్య శేషసుతుడన్

క. వైష్ణవులను నక్రాంతము
వైష్ణవచయ పాదచారు వారిజమధు వ
ర్ధిష్ణుడ సత్క్రియాజ్ఞ చ
రిష్ణుడ వెంగాఖ్యుడ ధరిత్రీస్థలిలోన్॥ 112

క. పరగంగ శతకమిది నే
విరచించితి శక్తికొలది విబుధులదయతో
తిరుపతివాసా నీకిది
పరమార్థత నొసగినాను బట్టుముప్రీతిన్ 122

క. చేకొంటివ నాశతకము
నీకంటను గాంచినావ నిశ్చయరీతుల్
యేకుంటి నడతలున్నను
నీకవితమె యింకమీద నిజమిది రమణా॥ 123

క. భువినుత్తరాది వంశో
ద్భవుడను నీదాసదాస పారంపర్యం
డవు నా చినశాళన్నకు
భవతరణము ధనమునొసగి పాలింపుహరీ॥ 124

క. శతకం బచ్చొత్తించెను
సతతంబును నీదుపాద జలరుహ యుగమున్
గతిగా నమ్మినవాడీ
హితమతితో శన్న నేలు మిందిరరమణా 125

క. పుత్రపవుత్రాప్తులును క
ళత్రంబాయువు ధనంబు లక్షణయుక్తుల్

పాత్రతనీవులునిమ్ము ప
విత్రుడు కాళన్నకెపుడు వేంకటరమణా। 126

క. అంగజ జనకానీకిక
మంగళహారతులనిత్తు మదినిశ్చలతన్
పొంగుచునానమో శ్రీతిరు
వేంగళనాథ స్వరూప వేంకటరమణా॥ 127

క. మంగళము సారసాక్షా
మంగళమలివేలిమంగ మానసరక్షా
మంగళము ధర్మపక్షా
మంగళమిదె శత్రుశిక్ష మాయుతవక్షా॥ 128

క ఈపృథివి దివియు సూర్యుడు
నాపంకజ వైరిభంబు లాశాంబుధులున్
నీపూజ లుండునంతకు
నీపుస్తక ముండుగాక యింపుగరమణా। 130

పారాయణదండకము.

శ్రీవేంకటేశా జితార్కప్రకాశా పృథుచ్ఛత్రునాశా బలీంద్రప్రవాశా రమేశా విలాసాతిరేకాంగనా మిత్రవిందాహృదాబ్జాతమిత్రా పవిత్రాబ్జనేత్రా ప్రతాపాతిచిత్రా సునీలాభ్రగాత్రా సదానిర్జరస్తోత్ర సుక్షేత్ర క్షేత్రజ్ఞ నక్తంచరాకాంత సూత్రంబులన్ ద్రెంచి గీర్వాణ కాళత్రముల్ నవ్వ నొవ్వంగ తజ్జాతి నిజ్జోడుగావించి యిద్ధాత్రినింగల్గు సత్పుణ్యవర్తుల్ సదాభోగమూర్తుల్ విధాతృప్రకీర్తుల్ నిధానప్రపూర్తుల్ దపోలోకకర్తుల్ మహాలోకభర్తుల్ వసిష్ఠాత్రిమార్కండ మాండవ్య జాబాలి భృగ్విశ్వామిత్రా భరద్వాజ మౌద్గల్య కౌండిన్య పరిస్కణ్వ పౌలస్త్య దూర్వాస మౌనీంద్ర ముఖ్యుల్ ప్రమోదంబు నందంగ జేసి రూపంబులన్ జూపి పాపంబులన్ బాపి హృస్యంరాళంబునందంతరాత్ముండవై నిండి బ్రహ్మాండ భాండంబులన్ నీదుగర్భాండ కోశంబునన్ జేర్చి పాదాబ్జయుగ్మంబు పాతాళలోకంబు మధ్యంబు మర్త్యంబు శీర్షంబు స్వర్గంబుగా స్థూలదేహంబునుందాల్చి సూక్ష్మంబునంజొచ్చి యందులోముందుగా బొంది సందేహసంకల్ప నాసక్తి బుట్టింపుచున్ దానినట్టింపయత్నించి సత్వంబుతో గూడి కారుణ్యంబున్ ధరించి నిత్యుండవై సత్యసంధుండవై నిశ్చలాత్ముండవై నిర్వికారుండవై దురితదూరుండవై స్మరణకర్హుండవై పరమపురుషుండవై వేదవేదాంతవేద్యుండవై బోధరూపుండవై సాధుసమ్మోదివై వాదభేదంబులందోలి బ్రహ్మముకేంద్రాభవుల్ నిన్నుస్తోత్రంబు పాత్రంబుగా

జేయు సంతోషిప్రై భక్తసంభాషిప్రై ఆత్మసంభూతుప్రై పాపకలి కాల దోషంబులఁ బాపగా వేంకటేశుండనఁ నొప్పియుఁ దొల్లినీకాదిశేషుండు తల్పంబుగాబట్టి యాశేషతల్పంబె యీభూతలంబందు శేషాచలంబంచు నాఖ్యఁ బ్రభూతంబుగాగాంచెనా రీతి నాశైల మీదాటచే నగ్రభాగంబునఁ మౌళిస్థానంబునం నిమ్నలాంగంబునఁ భద్రపీఠంబునఁ కపిలగోగర్భ నారాయణా కాశ జాబాలి యానారదాతుంబురుస్వామిపుష్కరణి విరజాస్థి యుఁ పాపవైనాశనీకృష్ణ కౌమార ధారావరాహేంద్ర సక్తి తోడ్భక్త తీర్థంబులఁ విష్వక్సేన పాండవము లాదిగాగల్గు తీర్థంబులున్నందు సింహేంద్ర సౌగంధికాపద్మ బృందంబులం దుఁ మరందంబునఁ గ్రోలి మత్తిల్లి చిత్తంబు లొత్తిల్ల గానం బ్రజేయు సద్భృంగసంగంబులఁ దీరప్రై శాల్య భూజాన్మ దబూజించిరోనాగ పుష్పించి ఫలితంబులై శీతమిళితంబు ధాతకలితంబులై యభ్రచలితంబులై కెంపుతులితంబులై మిం దువిరజాజి సంపెంగ బంధూక శ్రీగంధ భల్లాతకామ్రాతకా కేతకీ పనస జంబీర జంబూవటాశ్వత్థ మాకంద మాలూర హింతాల తాలాదివృక్షంబులఁ పృథుశాఖంబులల్లాడగామూగి గంభీరని న కలితాంబరాంక్షి తండోపతండంబులఁ శరభశార్దూలసిం హ నానామృగాళిల్ తపంబుండ యోగుల్ మితాధిక్యతాత్యాగు హితంబైనవాదుల్ గతంబైనక్రోధుల్ సతంబైనప్రోదుల్ త తంబైన యీదివ్యస్థానంబునఁ హస్తికుంభ స్తనిఁ యిందుబింబా ననఁ పద్మపత్రేక్షణఁ హంసయానఁ మహాపుణ్య సచ్చరితయా కాశ రాజాత్మజం కల్పవల్లిఁ మితాపాంగిభల్లిఁ దయాసత్యదల్లిఁ

గుణాఢ్యమల్లిఁ సదానందసంధాయినీ వేదసంచారిణీ యమ్మ
యిస్వరుసగన్నమ్మ మాయమ్మ యలిమేలుమంగమ్మనుఁ వక్షమం
దొప్పఁగా జేర్చియారా విరామంబురామంబు సుప్తప్రసుప్తంబు
జయవిజయ శంఖామహాశంఖ కాలంబులేవేళ లెందైన సత్కే
ళిత్రో గూడి క్రీడించిక్రీడించి విశ్రాంతినింబొంద నీతీర్థశైలాగ్రి భా
గంబునన్ వెల్లుభర్మాంచితాగోపురాట్టాల కంబుల్ ప్రవిస్తార వ
ప్రంబులున్ పేటలున్ బాటవాటంబులున్ పెండ్లికూటంబు లం
తఃపురానీకముల్ గల్గివిప్పారి యొప్పారు నత్తిరుపతీ నగరిమధ్యం
బునన్ మణిమయంబైన ధామంబునన్ భక్తులెంతెంతో పెన్
కోరికల్ కోరి శ్రీస్నోజముల్ నిత్యకల్యాణముల్ క్షీరసంకాశనై వే
ద్యముల్ చల్వపందిళ్లు చలివేందరల్ గొప్పయుద్యానముల్
ధ్యానముల్ దానధర్మాది సత్పూజలున్ భక్తినర్పించగాఁగాం
సద్దాసదాసాను దాసాళులున్ వైరినాశంబు లెంతో ఫలింపన్,
దాన్యుల్ నుతింపన్ మదాంధుల్ గలింపన్ మహాభోగ భాగ్యం
బునన్ గొల్వజెల్వారు శ్రీశాపరేశా నమస్తే నమస్తే
నమస్తే నమః

క. వల్లనమృదుపదయుగ మా
వల్లభ శ్రీ వేంకటేశ వైరివినాశా
యెల్లంవలి మహానందిని
చల్లగరక్షింపుమయ్య సారసనేత్రా॥

క. నాగేశ్వరామయాభిధుఁ
శ్రీగౌరవ సౌఖ్యములను జేకూరిచి భూ
భాగమున బ్రోవుమో శే
షాగనికేతనమునుంచి నాగవేష్టా॥

గద్యము। ఇది శ్రీమత్త్రిజగత్పతి వేంకటేశ్వర కృపా కటాక్షలబ్ధ
కవితావిశారదుండును పరవస్తువంశ సాగరచంద్రుం
డును శ్రీవత్సగోత్ర పవిత్రుండును చిన్నయశే
షాంబా కుమారుండును తిరుమేని రంగయ్య
గారి ప్రియశిష్యుండును సుగుణవిధేయుం
డు నగు వెంగయ్యగారిచే వ్రా
యంబడిన వేంకటరమణ శతకము
సమాప్తము

PRINTED AT THE JANAKI PRESS, PRODDUTUR.